### ఇందూరులో జాగృతి ఆధ్వర్యంలో
## మోదీ దిష్టిబొమ్మ దహనం

ఖలీల్‌వాడి, మార్చి 15: ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌వద్ద భారత జాగృతి ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాగృతినాయకులు మాట్లాడుతూ.. కవితను రాజకీయ కక్షతోనే అరెస్టు చేయించారని మండిపడ్డారు. రానున్న రోజుల్లో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని మట్టికరిపిస్తామన్నారు. కేంద్ర ప్రభు త్వం సీబీఐ, ఈడీలను అనుకూలంగా మలచుకొని రాజకీయంగా అందరిని దెబ్బతీస్తున్నదని ఆరోపించారు. కవిత అక్రమ అరెస్టును ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాగృతి ప్రతినిధులు నరాల సుధాకార్, లక్ష్మీనారాయణ భరద్వాజ్, పులి జైపాల్, శ్రీనివాస్‌గౌడ్, రేహన్ అహ్మద్, హరీశ్ యాదవ్, శోభావతి, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

### ఆగ్రహ జ్వాలలు, దిష్టిబొమ్మల దహనం

వేల్పూర్, మార్చి 15 : ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి. బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కవితను అరెస్టు చేయడం కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యగా పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేగుళ్ల రాములు, దయాకర్, సుంకరి రాము, పిట్ల సత్యం, బబ్బురు ప్రతాప్, మొండి మహేశ్, నోముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న జాగృతి ప్రతినిధులు



- కేసీఆర్‌ను ఎదుర్కోలేక కుట్రలు
- ఎన్నికల ముందర ఈడీని ఉసిగొల్పిన బీజేపీ
- కేంద్రం చేతిలో పావుగా మారిన దర్యాప్తు సంస్థ
- సోదాల పేరిట ఇంటికొచ్చి నిర్బంధం
- సుప్రీంకోర్టులో కేసు ఉండగానే అరెస్టు
- పరాకాష్టకు చేరిన అ'రాచకీయం'

# భగ్గుమన్న బీఆర్ఎస్

కవిత అక్రమ అరెస్టుపై మిన్నంటిన నిరసనలు

నిజామాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిరసనలు మిన్నంటాయి. బీజేపీతో పాటు మోదీకి 'ఈడీ'గం చేస్తున్న దర్యాప్తు సంస్థకు వ్యతిరేకంగా ఆందోళనలు జరిగాయి. లోక్‌సభ ఎన్నికల ముందర కావాలనే కవితను అరెస్టు చేశారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే కుట్రలకు తెర లేపారని ధ్వజమెత్తారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే, వేల్పూర్ సహా వివిధ ప్రాంతాల్లోనూ పార్టీ నేతలు ఆందోళనలు నిర్వహించారు. సోదాల పేరిట వచ్చి అరెస్టు చేసి తీసుకెళ్లిన వైనంపై మండిపడ్డారు. ఆడబిడ్డ అని కూడా చూడకుండా రాత్రివేళ హడావుడిగా ఢిల్లీకి తరలించిన తీరుపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

#### నేరుగా ఎదుర్కోలేకే..

బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేని దుష్ట శక్తులు దిగజారి ప్రవర్తిస్తున్నాయి. ప్రజాక్షేత్రంలో కేసీఆర్‌ను నేరుగా ఢీకొట్టే ధైర్యం లేక కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పాయి. మొదటి నుంచి తెలంగాణపైన, కేసీఆర్ కుటుంబంపైనా కేంద్రంలోని బీజేపీ కక్షగట్టింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్నాళ్లు నిధులు ఇవ్వకుండా సతాయించింది. తెలంగాణ అభివృద్ధికి మచ్చుకైనా సహకరించకుండా సహాయ నిరాకరణ చేసింది. మరోవైపు, ఢిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీని కుంభకోణంగా మలిచి.. అందులోకి ఎమ్మెల్సీ కవితను లాగింది. మొదట్లో కవితను సాక్షిగానే విచారణకు రావాలని దర్యాప్తు సంస్థ పిలిచింది. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా కవిత ఈడీ ఆదేశాలను పాటించి విచారణకు పూర్తిగా సహకరించారు కూడా. కానీ ఆ తర్వాత ఏం జరిగిందో ఏమో కానీ.. ఏ దుష్ట శక్తుల నుంచి వచ్చిన ఒత్తిళ్లో కానీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను నిందితురాలని పేర్కొంటూ అరెస్టు చేసింది. పైగా కవిత కేసు విషయంలో ఎలాంటి తీవ్రమైన నిర్ణయాలు (అరెస్టు లాంటివి) తీసుకోబోమని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చిన ఈడీ.. ఉన్నట్టుండి మాట తప్పింది. ఒకవైపు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా, తెల్లారితే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రానుండగా ఈడీ వ్యవహరించిన తీరు పక్కా రాజకీయ కోణంలోనే సాగినట్లు స్పష్టమవుతున్నది. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే కేంద్రానికి అధికారం చలాయించడం కుదరదు. దీంతో తమ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు విఘాతం కలుగుతుందన్న అభిప్రాయంతోనే కేంద్రం ఇలా అక్రమంగా అరెస్టు చేయించిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

#### సర్వత్రా భావోద్వేగం..

కవిత అరెస్టుపై సర్వత్రా నిరసనలు వెల్లువెత్తాయి. కవితను అరెస్టు చేసి తీసుకెళ్తున్న దృశ్యాలను టీవీల్లో చూసిన అభిమానులు, మహిళలు ఆవేదనకు గురయ్యారు. నిజామాబాద్ నగరంతో పాటు వేల్పూర్ తదితర ప్రాంతాల్లో రోడ్డెక్కారు. బీజేపీ, మోదీ, ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దిష్టిబొమ్మలను దహనం చేశారు.



నిజామాబాద్ జిల్లాకేంద్రంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అభివాదం చేస్తున్న కవిత

#### కోర్టులో ఉండగానే..

వాస్తవానికి ఢిల్లీ మద్యం పాలసీ కేసు దర్యాప్తు చేస్తున్న ఈడీ.. రెండేళ్లుగా టీవీ సీరియల్‌లా విచారణను సాగదీస్తున్నది. ఇందులో కవితను బాధ్యురాలిని చేసిన కాలం గడిపిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.. తీరా ఎన్నికల ముంగిట హడావుడిగా అరెస్టు చేసింది. పైగా ఈ కేసులో సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు తిలోదాకాలిస్తూ వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు తావిస్తున్నది. మహిళలను విచారణ పేరిట కార్యాలయాలకు పిలవడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టులో కవిత వేసిన పిటిషన్‌పై విచారణ జరుగుతున్నది. గతంలో విచారణ సందర్భంగా కవితను అరెస్టు చేయబోమని ఈడీ కోర్టులో అఫిడవిట్ కూడా దాఖలుచేసింది. కవిత వేసిన పిటిషన్‌పై శుక్రవారం కూడా అత్యున్నత న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. సరిగ్గా అదే సమయంలో హైదరాబాద్‌లో వాలిపోయిన ఈడీ అధికారుల బృందం కవిత ఇంట్లో దిగింది. సోదాల పేరిట వచ్చిన అధికారులు అక్రమంగా నిర్బంధంలోకి తీసుకున్నారు. గంటల వ్యవధిలోనే చకచకా సోదాలు పూర్తి చేయడం, అరెస్టు చేయడం, ఢిల్లీకి కవితను తరలించేందుకు ముందస్తుగానే ఫ్లైట్ టికెట్లను బుక్ చేయడం చూస్తుంటే ఇదంతా ప్లాన్‌లో భాగంగానే చేసినట్లు అర్థమవుతున్నది. ఎన్నికల ముందర బీఆర్ఎస్‌ను రాజకీయంగా దెబ్బ కొట్టడమే ఏకైక లక్ష్యంగా కవితను అరెస్టు చేశారన్న భావన వ్యక్తమవుతున్నది.

#### అండగా నిలిచిన నేతలు..

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు వార్త తెలియగానే ఆమె అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కవితకు మద్దతుగా బంజారాహిల్స్‌లోని ఆమె ఇంటికి చేరుకున్నారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తదితరులు కవిత ఇంటికి వెళ్లి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఈడీ వ్యవహార శైలిపై ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. రాజకీయాంగా కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను దెబ్బ తీయడానికే మోదీ కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తున్నదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల వేళ పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని, ఇదో విఫలయత్నంగానే మిగిలిపోతుందని వేముల తెలిపారు. ఇలాంటి పిట్ట బెదిరింపులకు భయపడబోమన్నా రు. చట్టపరంగా న్యాయస్థానాల్లో పోరాడుతాం. ప్రజాక్షేత్రంలో రాజకీయంగా తేల్చుకుంటామని స్పష్టం చేశారు.

#### వారు చెప్పిందే జరిగింది..

కేంద్ర దర్యాప్తు సంస్థలకు రాజ్యాంగం అనేక రక్షణలను కల్పించింది. పార్టీలకతీతంగా వ్యవహరించడంతోపాటు స్వేచ్ఛగా, పారదర్శకంగా దర్యాప్తు నిర్వహించాల్సిన బాధ్యతను కట్టబెట్టింది. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మాత్రం సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖలను గుప్పిట పట్టుకుని జేబు సంస్థలుగా మార్చేసింది. అందులో భాగంగానే తరచూ తమకు గిట్టని వారిపై దాడులకు ఉసిగొల్పారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు అవుతుందని మొదటి నుంచి ప్రచారం చేయడం చూస్తుంటే ఇదంతా రాజకీయ కుట్రలో భాగమేనని స్పష్టమవుతున్నది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, కె.లక్ష్మణ్ చెప్పింది చెప్పినట్లే దర్యాప్తు సంస్థలు ప్రవర్తించడం వెనుకున్న మర్మం ఏమిటో ఇప్పుడు బోధ పడింది. ఈడీ, సీబీఐ దర్యాప్తు బీజేపీ పెద్దల డైరెక్షన్ ప్రకారమే జరుగుతున్నదని ఆ పార్టీ నేతల వ్యాఖ్యలే స్పష్టం చేస్తున్నాయి. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన దర్యాప్తు సంస్థల కదలికలు, పనితీరు అంతా కూడా బీజేపీ కనుసన్నల్లోనే కొనసాగుతుండటంతో వీటి లక్ష్యం బీజేపీ రాజకీయ వ్యూహాలను అమలు చేయడమేనని తేలిపోయింది.

### బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయం

-మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, మార్చి 15 : రాజకీయ కక్ష సాధింపుతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కవితను అక్రమంగా అరెస్టు చేయించిందని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. కవిత అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను బీఆర్ఎస్‌ను నష్టపరుద్దామని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు బీఆర్ఎస్ నాయకులపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఎమ్మెల్సీ కవితకు అండగా ఉంటామన్నారు. న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

### రాజకీయ కక్షతోనే కవిత అరెస్టు

-రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి, మార్చి 15 : ఎమ్మెల్సీ కవిత అరెస్టు చట్టవిరుద్ధమని, ఇది పూర్తిగా రాజకీయ కుట్రలో భాగమని నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కవిత అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కవితను అరెస్టు చేయబోమని సుప్రీంకోర్టుకు చెప్పి కేసు పెండింగ్‌లో ఉండగా అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ఈడీని పంపి అరెస్టు చేయించిందన్నారు. రాజకీయ కక్ష సాధింపుతోనే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కుమ్మక్కైనట్లు ఆరోపించారు. రాజకీయ కుట్రలను నాటి ఉద్యమ స్ఫూర్తితో తిప్పకొడతామని హెచ్చరించారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to **Vasolla Gangadhar** S/o. V.Narayana, Age 53 Yrs, Occ: Business, R/o.H.No.1-1-537, Hanuman Nagar, Nizamabad (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. the objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property. Hence this Notice.

**SCHEDULE OF THE PROPERTY**

The open plot No.5 and Part of Open place, lies in Sy Nos.365/అ & 364 of Nizamabad shivar, Mandal and District Nizamabad admeasuring 173.34 Sq.Yds equal to 144.88 Sq.Mtrs situated at Nizamabad Town and Mandal, Nizamabad District, within the limits of Municipal Corporation, Nizamabad under the jurisdication of Regn.Sub Dist. Nizamabad and Regn.Dist Nizamabad (Subject matter of the Regd.Sale Deed Document No. 8764/2011 Dt.14.11.2011 SRO Nizamabad)

| | | |
|---|---|---|
| Plot No.5, | Sy.No.365/అ | Area 76.57 Sq.Yds |
| Part of Open place | Sy.Nos.364 | Area 97.77 Sq.yds |
| | | Total 173.34 Sq.Yds |

**As bounded by: North:** Open Place of Garden, **South:** 40'-0" wide road, **East:** 40'-0" wide road, **West:** Remaining part of Plot No.5 & Open place

**Sd/- R.JAGADISHWER RAO, Advocate**
Subhashnagar, Nizamabad, Cell:9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Syed Ashwak** Syed Dawood ali, Age 38 Yrs, Occ:Business, R/o.H.No.4-42, Jakranpally (V), Yedapally (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Syeda Aneesa** W/o. Syed Ashwak. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. the objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property. Hence this Notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open place bearing G.P.No.10-146/14 admeasuring total plot area 30'-0 x 30'-0"=900 Sq.fts equal to 100.00 Sq.yds situated at Janakampet Village of Yedapally mandal, Nizamabad District, within the G.P. limits of Janakampet, under the Jurisdiction of Regn. Sub Dist Bodhan and Dist.Regn. Nizamabad (Subject matter of the Regd. Sale Deed Doct No.7385/2023 Dt. 25.10.2023) **As Bounded by: North:** Bodhan-Nizamabad Road (100'-0" wide road) **South:** Open place of G.P., **East:** G.P.Road, **West:** House of Sri Dawood

**Sd/- R.JAGADISHWER RAO, Advocate**
Subhashnagar, Nizamabad, Cell:9848094409

## ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



తల్లిదండ్రులను కోల్పోయిన బాలుడిని పరామర్శిస్తున్న బిగాల గణేశ్‌గుప్తా

- అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా డిమాండ్
- తల్లిదండ్రులను కోల్పోయిన మల్లికార్జున్‌కు పరామర్శ

ఖలీల్‌వాడీ, మార్చి 15: ఆటో డ్రైవర్ స్వామి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా డిమాండ్ చేశారు. మూడు రోజుల క్రితం ఖిల్లా కెనాల్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ స్వామి తన ఆటో సరిగ్గా నడవడం లేదని తీవ్ర మనస్తాపానికి గురై భార్యను చంపి, తాను ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. దంపతులిద్దరు తనువుచాలించగా ఒక్కగానొక్క కొడుకు ఒంటిరివాడయ్యాడు. ఈ మేరకు అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా స్వామి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. మల్లికార్జున్‌కు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బిగాల మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినా.. ఎవరికి నష్టం జరుగుతుందనే ఆలోచన చేయలేదన్నారు. దీంతో కుటుంబ పోషణ భారమై ఆటో డ్రైవర్ దంపతులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో రోజుకోచోట ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఆటో డ్రైవర్ స్వామి కుటుంబానికి వెంటనే 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటోడ్రైవర్లకు ప్రతి నెలా రూ.10 వేల నుంచి 15 వేల వరకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత బస్సు స్కీం తీసుకువచ్చి ఆటోడ్రైవర్ల గురించి ఎందుకు ఆలోచన చేయలేదని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభు త్వం ఆలోచన చేయాలని, స్వామి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బిగాల వెంట బీఆర్ఎస్ నాయకులు సిర్ప రాజు, ఎనుగందుల మురళి, సూదం రవిచందర్, సుజిత్ సింగ్, సత్యప్రకాశ్, దారం సాయిలు, నవీన్, విక్రమ్‌గౌడ్, సాయి, రామడ్గు బాలకిషన్, రంగు, సీతారాం, సదానంద్, రవిచందర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**COACHING**

★ గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, & TET, DSC అభ్యర్థులకు 17-03-24 (ఆదివారం) నాడు 10am 1.00 pm ఉచిత MOCK టెస్ట్ నిర్వహించబడును. Cont: Success Sutra coaching centre, Kanteshwar bypass Nzb. Cell: 9392913077

NTZ-324528

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## హామీలను అమలుచేయండి..

- మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి
- బాన్సువాడలో 50 మంది లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, మార్చి 15 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల్లో 13 స్కీంలు వంద రోజుల్లో అమలుచేస్తామని హామీ ఇచ్చి శనివారంతో వందరోజులు పూర్తవుతున్నదని తెలిపారు. హామీలను అమలుచేస్తే పేదలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నా రు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 50 మంది లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిందని గుర్తుచేశారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే మరో మూడు నెలల కాలయాపన చేస్తుందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో బాన్సువాడ నియోజకవర్గంలో 16 వేల మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అందించామని తెలిపారు. ఇప్పుడు కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకంలో లక్షా116 రూపాయలతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పిందని, ఇంతవరకు దానికి సంబంధించి నియమ నిబంధనలు లేవన్నారు. 18 ఏండ్లు నిండిన ఆడబిడ్డలకు రూ.2500, పింఛన్ రూ. 4వేలు, రైతుబంధు పథకం ద్వారా రూ. 15 వేలు ఇస్తామని ఇప్పటి వరకు రూ. 10 వేలు కూడా సరిగా వేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, ఎంపీపీలు సుజాతా నాగేందర్, జడ్పీటీసీ శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



### ఓట్ ఫర్ ఇండియా

**బాన్సువాడ** మండలం దేశాయిపేట్ గ్రామంలోని శ్రీరాం నారాయణ్‌ఖేడియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు ప్రాధాన్యతపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటు అనే ఆంగ్ల అక్షరాల ఆకృతిలో విద్యార్థులు కూర్చొని ఓట్ ఫర్ ఇండియా అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు విఠల్, శంకర్‌రావు, కృష్ణ, చిరంజీవి, శ్రీదేవి, అనిత, పద్మ, రేఖ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

*-బాన్సువాడ రూరల్, మార్చి 15*

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/s. Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to Mohammed Gaousuddin S/o. Mohammed Karimuddin @ Mohammed Gousuddin S/o.Kareemuddin @ Mohd. Ghouse S/o. Mohd. Kareem, Aged 53 Yrs, Occ: Business, R/o. H.No.4-51/3, Ramadugu (V) Dharpally (M), Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property. Hence this Notice.

**SCHEDULE OF THE PROPERTY-A**

The Open plot No.8, lies in Sy No.56/ఋ of Ghanpur Village shivar admeasuring 108.75 Sq.Yds or 90.92 Sq.Mtrs situated at Ghanpur Village, Dichpally Mandal, Nizamabad District within the limits of Gram Panchayat Nadipally Village, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad (Subject Matter of the Regd.Sale Deed Document No.1894/2013 Dt.15.03.2013 SRO Nizamabad Rural) **As bounded by: North:** Plot No.9, **South:** Plot No.7, **East:** Plot of Sakali Mallaiah, **West:** 9'-0" wide Road.

**SCHEDULE OF THE PROPERTY-B**

The Open plot No.9, lies in Sy No.56/ & 56/ఋ admeasuring 108.88 Sq.Yds or 91.63 Sq.Mtrs situated at Ghanpur Village, Dichpally Mandal, Nizamabad District within the limits of Gram Panchayat Nadipally Village, under the jurisdication of Regn.Sub Dist Nizamabad Rural and Regn. Dist. Nizamabad (Subject matter of the Regd.Sale Deed Document No. 10007/2006 Dt. 22.08.2006 Nizamabad Rural)
**As bounded by:North:** Plot of Ibrahim, **South:** Plot No.8, **East:** Plot of Sakali Mallaiah, **West:** 9'-0" wide road

**Sd/- R.JAGADISHWER RAO, Advocate**
Subhashnagar, Nizamabad, Cell:9848094409

**THE PRIMARY AGRICULTURE CO-OPERATIVE SOCIETY**
**Kudwanpoor, Nandipet Mandal, NIZAMABAD DIST.**

C.T.N.No. 01/CW/PACS GODOWN/ 2023-24 Dt:15-03-2024

Name of the work: **(1). CONSTRUCTION OF PACS 500 MT GODOWN AT KUDWANPOOR (V) NANDIPET (M) NIZAMABAD DIST.** (2) Approximate value of work Rs. 38.66 Lakhs (3) **1% EMD Rs.38660/-** DD in favour of CEO **"PACS KODAPGAL BIG** (4) Cost of tender schedule **Rs.1500/-** DD in favour of CEO **"PACS KUDWANPOOR (5) Date of Receipt of applications and issue of tender schedules: 16-03-2024 to 23-03-2024 upto 2.00 PM (6) Date of receipt of tenders : 23-03-2024 at 3.30 PM (7) Date of Opening of Tenders: 23-03-2024 upto 3.00 PM** (8) Period of completion: 90 Days (9) Class of contractor firm eligible for tendering "Class-V (civil) & above As per GO MS No. 94 I & CAD dt.1-07-03 & its amendments. **NOTE:**1 If the office happens tobe closed on the dates specified above the respective activity will be performed at the designated time on the next working days without any notification 2 Any other deatils can be had from the office of the Chief Executive Office PACS KUDWANPOOR in office hous. 3. Any Reason the **PACS KUDWANPOOR** will have the Rights and Powers for Cansalisation **PACS KUDWANPOOR**

**Sd/- Chief Executive Officer, PACS Ltd. Kudawanpoor**